నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం
19 ఆగస్టు 2025 పేజీలు : 08



## మున్సిపల్ స్థలాలు పరిశీలన

కమిషనర్ నందన్



**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఆక్రమిస్తూ నిర్మించిన కట్టడాలను అన్ని డివిజన్లలో గుర్తించి, సంబంధిత నోటీసులను జారీ చేసి వాటిని తొలగించాలని కమిషనర్ వైఓ నందన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ స్థానిక

-మిగతా 2లో

## మంత్రి లోకేష్ పర్యటనలో ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టుల సాధనే లక్ష్యంగా ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసేందుకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా పార్లమెంట్ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీలతో నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

-మిగతా 2లో

### అసెంబ్లీ ఆవరణంలో..

## శరవేగంగా అదనపు భవనం నిర్మాణం

- భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి నారాయణ
- వచ్చే సోమవారం కల్లా భవనాన్ని అందుబాటులో తెస్తామని సిఆర్డిఏ అధికారులు వెల్లడి

2 లో



### అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను గుర్తించి

## నోటీసులు జారీ చేయండి

కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాలు, అనుమతులను మించి నిర్మించిన కట్టడాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని కమిషనర్ వై.ఓ నందన్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్

### కావలి తెలుగుదేశం పార్టీలో..

## భగ్గుమన్న విభేదాలు !

- రోజురోజుకి ప్రస్తుత ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేక పవనాలు
- సమయం వచ్చినప్పుడు మేమేంటో చూపిస్తామంటున్న టీడీపీ సీనియర్ నాయకులు

**2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధించిన విషయమే అందరికీ తెలిసిందే.. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఉద్యోగులు, సామాన్య మానవులు సైతం పార్టీ చేస్తున్న కార్యకలాపాలు ప్రజా వ్యతిరేక విధానాలపై అసంతృప్తితో విసిగి వేజారి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారు. అయితే కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో భిన్నాభిప్రాయాలు, వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.**

**కావలి, మేజర్‌న్యూస్ :** ఎన్నికలకు ముందు ప్రస్తుత ఎమ్మెల్యే సభ్యులు, సమావేశాల్లో, నన్ను గెలిపించిన నా ప్రజలకు, జనసేన, బీజేపీ వారికి కూడా అన్ని విషయాల్లో సముచిత స్థానం కల్పిస్తానని ఆనాడు తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న ప్రస్తుత ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు సైతం నాకోసం పదవి త్యాగం చేసిన మాలేపాటిని సభలు సమావేశంలో ఎంతో పొగడడం జరిగింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దగదర్తి మండలంలో ఏం జరిగిందనేది ప్రజలకు తెలిసిన విషయమే. అయితే ప్రస్తుతం కావలి పట్టణం నియోజకవర్గాల్లో ఆది నుంచి తెలుగుదేశం పార్టీ రక్తంగా ఉంటున్న సీనియర్ నాయకులని సైతం ప్రస్తుత ఎమ్మెల్యే లెక్కచేయకుండా ఉండడం వారిని ఎన్నికల వరకు పనులు చేయించుకొని దూరం పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా గెలిచిన అతి తక్కువ కాలంలోనే సీనియర్ నాయకులు టీడీపీ నెల్లూరు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర వారి వార్డులో ప్రచార నిమిత్తం వచ్చినప్పుడు కొన్ని అసభ్యకరమైన మాటలు మాట్లాడటంతో తను పార్టీకి దూరంగా ఉండడం తరువాత తెలుగు దేశం పార్టీ కొంతమంది పని చేసిన వ్యక్తులను తను దూరంగా పెట్టడం అలాగే ఇటీవల కాలంలో సీనియర్ నాయకులు ముసునూరు శ్రీహరి నాయుడును ఏదో చిన్న విషయం దగ్గర తనుతో కూడా వాగులాటడం అది చివరికి నీవెంత.. నీవెంత.. అనే స్థాయికి వెళ్లడం అక్కడే ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశ్చర్యంతో ఒక్కసారి చూడడం అది

-మిగతా 2లో

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిఆర్ జిఎస్) కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 78 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలియజేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం జరిగేలా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ హిందూ ప్రియ,

-మిగతా 2లో

### రైతు సంఘాల నాయకులను అక్రమ అరెస్టులుపై

## సీపీఎం రాస్తారోకో



05లో

# అసెంబ్లీ ఆవరణంలో శరవేగంగా అదనపు భవనం నిర్మాణం

- భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి నారాయణ
- వచ్చే సోమవారం కల్లా భవనాన్ని అందుబాటులో తెస్తామని సిఆర్డిఏ అధికారులు వెల్లడి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** అమరావతిలోని అసెంబ్లీ ఆవరణంలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని సోమవారం రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. భవన నిర్మాణం మొత్తం 1224 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జీ+1 ఉండే విధంగా చర్యలు చేపట్టారు.అందులో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో మీడియా పాయింట్ చేసి డైనింగ్ రూమ్, కిచెన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా మొదటి అంతస్తులో 16 చాంబర్లు, వెయిటింగ్ హాల్, సర్వర్ రూం ఏర్పాటు చేశారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. వచ్చే సోమవారం నాటికి భవనం అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రికి సీఆర్డీఏ అధికారులు తెలియజేశారు. మంత్రి నారాయణ వెంట అసెంబ్లీ కార్యదర్శి సూర్యదేవర ప్రసన్న కుమార్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో ఈ మేరకు ఆయన కార్యాలయంలో ఇతర ఎంపీలతో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. అంతకు ముందు ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. రాధాకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు జేపీ నడ్డా పిలుపునిచ్చిన నేపథ్యంలో కూటమి ఎంపీలు ఈ సందర్భంగా రాధాకృష్ణతో భేటీ అయ్యారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

*(మొదటి పేజీ తరువాయి)*

వేదయపాలెం సిఐ శ్రీనివాసరావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..**

▶▶ పొదలకూరు పరిధికి చెందినటువంటి ఇద్దరు దంపతులు బీటెక్ పూర్తి చేసినట్లు, లింక్డ్ ఇన్ ద్వారా మాధురి, వెంకటరమణ, చేతన్ అనే వ్యక్తులు పరిచయమై బెంగళూరులో సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి రూ.3.40లక్షల నగదు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ బెదిరిస్తున్నారని అదేవిధంగా నెల్లూరు రూరల్ పరిధికి వ్యక్తిని, హైదరాబాద్‌కు చెందిన సుదర్శన్ అనే వ్యక్తి క్రిప్టో ట్రేడింగ్ పేరుతో అధిక లాభాలు వస్తాయని నమ్మించి 8లక్షల రూపాయలు ఇన్వెస్ట్ చేయించి, 6నెలల నుండి ఎటువంటి ప్రాఫిట్ ఇవ్వకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా, ఫోన్లో రెస్పాండ్ కాకుండా ఆర్థికంగా నష్టం పరిచి, ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶ వేదాయపాలెం పరిధికి చెందినటువంటి మహిళకు యొక్క 15 సంవత్సరాల కుమారుడు ఉన్నట్లు, ఆత్మకూరు పరిధికి చెందిన దుర్గాభవాని అనే 20 సంవత్సరాల మహిళ ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకొని, పది రోజుల క్రితం తన కుమారుడిని తీసుకెళ్లి బలవంతంగా పెళ్లి చేసుకున్నట్లు, తన కుమారుడి కనిపించడం లేదని ఆచూకీ కనుగొని అప్పగించాలని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶ ఉదయగిరి పరిధికి చెందిన మహిళను అదే ప్రాంతానికి చెందిన వెంకట్ కుమార్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో పరిచయం పెంచుకొని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి, ఇప్పుడు పెళ్లికి నిరాకరిస్తూ సోషల్ మీడియాలో ఫోటోలు అప్లోడ్ చేసి ఇబ్బంది పెడుతున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶ ముత్తుకూరు పరిధికి చెందిన వ్యక్తి యొక్క కుమారుడు అనుమానాస్పదంగా మరణించాడని, కేసు నమోదు చేశారని, సమగ్ర దర్యాప్తు జరిపి తన కుమారుడు మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

▶▶ నెల్లూరు టౌన్ పరిధికి చెందిన మహిళను తన భర్త చెడు అలవాట్లకు లోనై పిల్లలను పట్టించుకోకుండా, తన బంగారం ఇంటి పాత్రలను కూడా అమ్మేసి తాగేస్తున్నట్లు, పిల్లల పోషణ కూడా కష్టంగా ఉందని అంతేకాకుండా భర్త నుండి తనకు ప్రాణహాని ఉందని అదే విధంగా వెంకటాచలం పరిధికి చెందిన మహిళను తన భర్త అత్తమామలు అధిక కట్నం కోసం వేధిస్తూ విడాకులు ఇవ్వాలని బెదిరిస్తూ ఇంటి నుంచి గెంటివేసారని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.

▶▶ కావలి పరిధికి చెందినటువంటి వృద్ధురాలిని తన కుమారులు ఇంటి నుండి తరిమి వేశారని రాత్రిపూట బస్టాండ్లో పడుకుంటున్నట్లు తినడానికి తిండి కూడా లేదని, కొడుకు కోడలు పట్టించుకోవడంలేదని విచారించి న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా సంతపేట పరిధికి చెందిన వృద్ధుని తన మీద ఉన్న ఆస్తి మొత్తం రాయించుకొని తన చిన్న కుమారుడు ఇంటి నుండి గెంటివేశాడని కొట్టి వేధిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.

# మున్సిపల్ స్థలాలు పరిశీలన : కమిషనర్

*(మొదటి పేజీ తరువాయి)*

జాఫర్ సాహెబ్ కాల్వకట్ట పరిసర ప్రాంతాలలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కాలువ కట్ట ప్రాంతంలో రోడ్లను ఆక్రమిస్తూ ఇరుపక్కల ఉన్న ఆక్రమణలను, వ్యాపారాలను కమిషనర్ గమనించి, సంబంధిత వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నోటీసులు జారీ చేసి వెంటనే ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన రోడ్డు మార్జిన్ ప్రతి ఒక్కరు గుర్తించేలా అన్ని ప్రాంతాలలో మార్కింగ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం మైపాడు రోడ్డు ప్రాంతంలో మున్సిపల్ స్థలాలను కమిషనర్ పరిశీలించారు. సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్టు నిర్మాణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. అనంతరం స్థానిక ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. సమీప ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయానికి కారణం అవుతున్న వాహనాలను పార్కింగ్ చేసే విధానంలో ప్రణాళిక పాటించాలని హెూటళ్ల నిర్వాహకులకు సూచించారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో రోడ్డును ఆక్రమిస్తూ వ్యాపారాలు చేసేవారిని నియంత్రించేందుకు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం రామలింగాపురం ప్రాంతంలో నూతన రోడ్డు నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కావలి తెలుగుదేశం పార్టీలో భగ్గుమన్న విభేదాలు

*(మొదటి పేజీ తరువాయి)*

కావలి పట్టణంలో సంచలనంగా మారింది. అయితే మునుసూరు మున్సిపల్ షాపులు విషయంలో వివాదం చిలికి చిలికి గాలిగాలివానగా మారి చివరికి షాపుల విషయంలో దాడులకు తెగబడ్డం ఒక వర్గం వారు కేసులు పెట్టడం ఇంకొక వర్గం వారిపై కేసు నమోదు చేయడం ఇటు శ్రీహరి నాయుడు వర్సెస్ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిగా అక్కడ పరిస్థితులు మారిపోవడం.. చివరకు శ్రీహరినాయుడుని రూరల్ స్టేషన్కు పిలిపించి కొన్ని గంటలు స్టేషన్లో కూర్చుని పెట్టడం కావలి పట్టణంలోనే తెలుగుదేశం పార్టీలోనే కాకుండా నియోజకవర్గ ప్రజల్లో కూడా ఈ విషయంపై వెనకాల ఎవరున్నారో.. అని ఈ విషయంపై బహుజోరుగా చర్చించుకోవడం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. కావలి పట్టణంలో రోజు రోజుకీ తెలుగుదేశం పార్టీలో ఏం జరుగుతుందో అని ప్రజలు గుసగుసలాడుకోవడం చర్చినీయాంశంగా మారింది.. అలాగే కావలి పట్టణంలో మనీ స్కాంలో సుభాని దగ్గర 100 కోట్లకు పైగా తీసుకోవడం వెనుక అసలు రహస్యం ఏమిటి.. అనేది ప్రజల్లో ప్రశ్నార్థకంగా మారింది. వైసిపి ప్రభుత్వం దీనిపై పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఆ విషయాన్ని ప్రజలకు బహిరంగ ప్రదేశాల్లో చెప్పినప్పటికీ మరి తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎందుకు మౌనంగా ఉన్నట్లు. అంతేకాకుండా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తన నియోజకవర్గంలో తన సొంత గ్రూపును తయారు చేసుకొనుటకు మొదటి నుండి కూడా పార్టీ కోసం పనిచేసిన టిడిపి క్యాడర్ను దూరం చేసుకుంటూ రావడం వల్ల పార్టీలో వర్గ విభేదాలు తీవ్రం అవుతున్నవి. కావలి పట్టణంలో ఇలాంటి పరిస్థితులు రావడానికి గల కారణాలు ఏమిటి అని కావలి పట్టణంలోనూ నియోజకవర్గంలోనూ మేధావులు టీడీపీలో కొంతమంది సీనియర్లు కార్యకర్తలు కూడా ఈ విషయంపై చర్చించుకోవడం విశేషం.

# మంత్రి లోకేష్ పర్యటనలో ఎంపీ వేమిరెడ్డి

▶ కేంద్ర మంత్రులను కలిసిన వీపీఆర్



*(మొదటి పేజీ తరువాయి)*

కేంద్రమంత్రులు జైశంకర్, జేపీ నడ్డాలతో సమావేశం అయ్యారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం-2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో లోకేశ్ సమావేశమై పలు రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్, ఎంపీల బృందం ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా శాఖల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు చేయాల్సిన సహాయం, ప్రాజెక్టులపై లోకేష్ చర్చలు జరిపారు. కేంద్రమంత్రులు సర్బానంద సోనోవాల్, అశ్వనీ వైష్ణన్‌ని కలిసిన లోకేష్, ఎంపీల బృందం వివిధ రైల్వే ప్రాజెక్టుల విషయమై సుధీర్ఘంగా చర్చించారు.

# అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయండి

*(మొదటి పేజీ తరువాయి)*



వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలకు అడ్డంకిగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను, ఆక్రమణలను అన్ని డివిజన్లలో తప్పనిసరిగా తొలగించి ట్రాఫిక్ నిర్వహణకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. నగరవ్యాప్తంగా చికెన్ షాపుల వద్ద లోడింగ్ అన్లోడింగ్ ప్రక్రియలో వ్యర్థాలు రోడ్లపై పడకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించామని, ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-6, హౌసింగ్-13, టౌన్ ప్లానింగ్-10, రెవెన్యూ-5, పబ్లిక్ హెల్త్-8, ఆప్కాస్-1, అకౌంట్ సెక్షన్-2, అడ్మినిస్ట్రేషన్-1, పెన్షన్-3, మొత్తం-49 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ శేషగిరిరావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, మేనేజర్ రాజేశ్వరి, ఇతర అన్ని విభాగాల సెక్రెటరీ శ్రీలక్ష్మి, టీపీఆర్ఓ వాసు బాబు అధికారులు, సూపరెంటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుడు ఆవేదన

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం గ్రీవెన్స్ డేలో మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు మండల తహసిల్దార్‌కి అర్జీలు సమర్పించడం జరిగింది. అర్జీల పై స్పందించిన మండల తహసిల్దార్ అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కార దిశగా చూస్తామని తెలియజేయడం జరిగింది.



**అర్జీదారుడు ఆవేదన :** సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఊటుకూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్91-01 తురక నరసయ్య తండ్రి నరసయ్యకు ఉన్న నాలుగు ఎకరాల మెట్ట భూమికి హద్దులు చూపించమంటూ తురక నరసయ్య కుమారుడు తురక శివయ్య గతంలో తహసిల్దార్‌కి పలుమార్లు అర్జీలు సమర్పించినప్పటికీ అర్జీలకు స్పందించిన గత ఎమ్మార్వో రమాదేవి తన సిబ్బందితో కలిసి తురక శివయ్యకు పొలంను సర్వే చేసి హద్దులను చూపించడం జరిగింది. కానీ తాసిల్దార్ రమాదేవి ఉన్నపలంగా బదిలీ కావడంతో పొలానికి సంబంధించి బౌండర్ మ్యాప్ ను ఎంజాయ్మెంట్ స్కెచ్ను సబ్ డివిజన్‌ను చేయలేకపోయారు. తురక శివయ్య పొలంపై కన్నేసిన మైనింగ్ మాఫియా కబ్జా చేయడాకి శివయ్య భూమిపై దళితుల చేత పట్టాదారున్ని భూమిని కబ్జా చేయించారు. శివయ్య కబ్జాదారులపై కేసు ఇవ్వగా స్పందించిన సైదాపురం ఎస్ఐ కాంతి కుమార్, భూమికి సంబంధించిన వివరాలను ఇవ్వమని తహసిల్దార్‌ని కోరడం జరిగింది. అయితే తహసిల్దార్ నివేదిక ఇవ్వడంలో ఆలస్యం కావడంతో అర్జీదారుడు తహసిల్దార్‌ని తనకు జరిగిన అన్యాయంపై పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ.. పొలం యొక్క బౌండర్ మ్యాప్‌ను ఇప్పించి ఎంజాయ్మెంట్ స్కెచ్‌ను సబ్ డివిజన్ చేయవలసిందిగా తురక శివయ్య వినతిపత్రం ద్వారా తహసిల్దార్‌కి సమర్పిం చడం జరిగింది. స్పందించిన తహసిల్దార్ సుభద్ర తక్షణమే పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.

## ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి శ్వాస..

# దానిని కాపాడటం మనందరి బాధ్యత : కుంతూరు శ్రీనివాసులు



**కావలి, మేజర్‌న్యూస్ :** బీహార్లో రాహుల్ గాంధీ ఆగష్టు 17వ తేదీన తలపెట్టిన ఓటర్ అధికార యాత్రకు సంఘీభావంగా కావలి రాహుల్ గాంధీ అభిమాని, కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని కుంతూరు శ్రీనివాసులు కావలి నుండి కాణి పాకం వరకు సైకిల్ పాదయాత్ర ప్రారంభించారు. గతంలో ఎన్నికల్లో రాహుల్ గాంధీ వాయినాడ్ నుండి పాదయాత్ర ప్రారంభించారు. కుంతూరు శ్రీనివాసులు రాహుల్ గాంధీ అభిమాని కావలి నుండి వాయునాడు సైకిల్ యాత్ర ప్రారంభించడం జరిగింది, తను రాహుల్ గాంధీ అభిమానిగా ఉంటూ రాహుల్ గాంధీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళుతున్న ఒకే ఒక్క అభిమాని కుంతూరు శ్రీనివాసులు తను రాహుల్ గాంధీ తలపెట్టిన ఓటర్ అధికార యాత్రకు సంఘీభావంగా తను కావల నుండి బయలుదేరడం జరిగింది. అనంతరం కుంతూరు శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇది కేవలం ఓటు హక్కు కోసం పోరాటం మాత్రమే కాదని ఇది మన రాజ్యాంగాన్ని మన ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమం అని యువత రైతులు కార్మికులు ఉద్యోగులు ప్రతి పౌరుడు ఒకే స్వరముతో లేచి నిలబడే సమయం వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా ఈసారి ఎన్నికల్లో ఓటు దొంగలు ఓడుతారు.. ప్రజలు గెలుస్తారు.. ప్రజాస్వామ్యం గెలుస్తుందని.. అనే నినాదంతో కావలి నుండి కాణిపాకం వరకు సైకిల్ యాత్రను ప్రారంభించారు. రాహుల్ గాంధీ యాత్రకు సంఘీభావంతో వీలైతే దయచేసి మిస్డ్ కాల్ ఇవ్వమని ప్రజలు కోరారు.

## స్మశాన వాటికలను కాలువ వాగులను..

# ఆక్రమించిన మైనింగ్ మాఫియా

### ఆవేదన వ్యక్తపరిచిన హైకోర్టు లాయర్

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని ఊటుకూరు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 139, 140, 88 స్మశానం, వాగు ఉన్న పోరంబోకు భూములను ఆక్రమించిన మీనాక్షి సుందరం మైనింగ్ వారు లీజు లేకున్నాప్పటికీ ఉన్నదంటూ బుకాయిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ధిక్కరిస్తూ ఓపెన్ కాస్టింగ్ మైనింగ్ చేస్తున్నది. ఊటుకూరు గ్రామంలోని మీనాక్షి సుందరం మైనింగ్ వారు గ్రామంలోని స్మశాన వాటికను, హరిజన వాడ స్మశాన వాటికను మూడిటి కూడల్ని దారులను ఆక్రమించి వాటిదారులను మూసి వేయించి గిద్దలూరుకు చెరువుకు పోయే కాలవ వాగును ఆక్రమించి లీజు లేకున్నాపటికీ ఉన్నట్టు సృష్టించి చూపిస్తూ నకిలీ డాక్యుమెంట్లను భూమి స్కెచ్లను చూపిస్తూ దౌర్జన్యం చేస్తూ సర్వే రాళ్లను నలదిక్కులు చట్ట విరుద్ధంగా అక్రమంగా నాటారు. ఓపెన్ కాస్టింగ్ మైనింగ్ చేస్తూ 140



హైకోర్టు వారు ఇచ్చిన ఆదేశాల మేరకు డబ్ల్యూపీఎన్ఓ (పిల్) నెంబర్ :140/2022 తేదీ 14/09/2022 ఇచ్చిన కామన్ ఆర్డీలకు వ్యతిరేకంగా ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేస్తూ ఉన్నారు. గ్రామంలో చుట్టుపక్కల నివసించే ప్రజలు ఈ బ్లాస్టింగ్ కారణంగా భయభ్రాంతులకు గురవుతూ బిక్కుబిక్కు మంటూ నివసిస్తూ ఉన్నారని టి.నారాయణ హైకోర్టు లాయర్ సైదాపురం మండల తహసిల్దార్‌కి మీనాక్షి సుందరం మైనింగ్‌పై ఫిర్యాదు చేశారు.

# విద్యుత్ శాఖ వారీ హెచ్చరిక

### ▸ వర్షాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం చేత కురిసే వర్షాలకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యుత్ శాఖ ఏఈ నాగూర్ వలి కొన్ని జాగ్రత్తలను సూచించారు అవివర్షపు వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల దగ్గర గుమికూడ దని తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్‌చేయకూడదని ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్త పడాలని వర్షాకాలంలో ఇంటి వద్ద ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు వంటివి బహిరంగ ప్రదేశాల్లో ఉంచకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దు. వెంటనే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వండి. వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దు. తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని తెలిపారు ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి. వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దు. విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర గుడారాలు, షెడ్‌లు, టెంట్లు వేశాకూడదు. పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఆడకూడదని తెలిపారు. వర్షాకాలంలో ఇంటి లోపలికి వచ్చే కరెంట్ షాక్‌లను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటిలో ఫ్యూజ్ లైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలనితడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దు. వర్షాకాలంలో మోటార్ వాడకం తగ్గించాలి. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ 1912 నంబర్‌కి కాల్ చేయాలని తెలిపారు కావున ప్రజలు వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.

## మండలంలో ఆధార్ స్పెషల్ క్యాంపులు : ఎంపీడీవో



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అమర్ తెలిపారు. ఈనెల 19 నుంచి 30 వరకు వివిధ సచివాలయాలలో క్యాంపులు జరుగుతాయి. ఆగస్టు 19 నుంచి 21 వరకు తూర్పుపల్లి, ఏటూరు సచివాలయాల్లో, 22 నుంచి 23వరకు పాడేరు, ఆదురుపల్లి సచివాలయాలలో, 28 నుంచి 29 వరకు పాతపాడు, వావిలేరు సచివాలయాలలో నిర్వహించను న్నారు. 0-6 సంవత్సరాల పిల్లలకు ఆధార్‌కార్డులు, బయోమెట్రిక్ అప్డేట్ సదుపాయం ఉంటుందని తెలిపారు. మండల వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## గుండ్లపాలెం పీఏసీఎస్ ఛైర్మన్‌గా పముజుల ప్రదీప్




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా సౌత్ మోపూరు గ్రామానికి చెందిన టిడిపి నేత పముజుల ప్రదీప్ సోమవారంనాడు గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అలాగే సొసైటీ డైరెక్టర్లుగా కుండా సురేష్‌రెడ్డి, రాపూరు పెంచలయ్య బాధ్యతలు చేపట్టారు. అనంతరం గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి తుళ్లూరు మల్లికార్జున్ నూతన పాలకవర్గ కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు చైర్మన్ పముజుల ప్రదీప్ తో పాటు డైరెక్టర్లను ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ జలదంకి సుధాకర్, సౌత్ మోపూర్ గ్రామ టిడిపి అధ్యక్షుడు అన్నం సుధాకర్ గౌడ్, వెల్లంటి టిడిపి నాయకులు, ఉప్పుటూరు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై చర్చించిన జనసేన గునుకుల కిషోర్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సామాన్యుడి సమస్యకి జవాబు తానై డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం విశేష ఆదరణ పొందిన సంగతి విదితమే. వారి స్ఫూర్తితో నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు ఏపి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం, గోమతి నగర్ నందు ప్రతి బుధ, శనివారాలు జరిగుతున్న జనవాణిలో వచ్చిన పలు సమస్యల పరిష్కారానికై సోమవారం జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలెక్టర్ ఓ ఆనంద్‌ని కలిసి పరిష్కార మార్గాలను కోరారు. పూర్వీకులకు హక్కు గల భూమిలో వేరొకరు స్వాధీన పరచుకొని నిమ్మ చెట్లు వేశారు అడ్డగిస్తే మాపై కేసులు నమోదు చేశారు. మా పత్రాలు పరిశీలించి పున్యమ్మకి న్యాయం చేయాలని కోరారు. క్యాన్సర్ బాధితులకు క్యాన్సర్ హాస్పిటల్ ఉచితంగా మందులు పంపిణీ సరఫరా ఆగిపోయింది. దాని పునరుద్ధరణకు మార్గాలను చూపాలని కోరారు. క్యాన్సర్ బాధ్యతలకు హాస్పిటల్లో క్యాన్సర్ హాస్పిటల్ ఉచితంగా మందులు పంపిణీ సరఫరా ఆగిపోయింది. దాని పునరుద్ధరణకు మార్గాలను చూడండి. ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్‌లో ఎమ్మారై లాంటి సేవలు అప్పుడప్పుడు నిలిచిపోయే పరిస్థితి ఉంది, వైద్య సేవలు పేదలకు నిరంతరం అందుబాటులో ఉండే సాగే చర్యలు తీసుకోవాలి కోరారు. కలెక్టర్ ఓ ఆనంద్ సమస్యలను సానుకూలంగా విని, చర్చించి అధికారులతో సమస్యల పరిష్కారం మార్గానికి చూపు తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, 13 డివిజన్ నాయకుడు పేనేటి శ్రీకాంత్, జనసైనికులు మౌనేష్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# రెండు దేవస్థానాలు అభివృద్ధికి 5లక్షల ఆర్థికసాయం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని మినగల్లు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధి కొరకు దేవాదాయ శాఖ సర్వ శ్రేయోనిధి పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, మాజీ సర్పంచ్ శాఖమూరి వెంకటేశ్వర్ల నాయుడు, లింగంగుంట ఉప సర్పంచ్ మెట్టుకూరు సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మెట్టుకూరు మనోజ్ కుమార్ రెడ్డి, నెల్లూరు జిల్లా తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రెండు దేవాలయాలు అభివృద్ధిలో వెనుక పడ్డాయని ఈ విషయాన్ని ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఆర్థిక సహాయం చేయించారని అన్నారు. ఈ రెండు దేవాలయాలకు ఆర్థిక సహాయం చేయించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు జిల్లా సహకార సంఘం సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డికి ధన్యవాదాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్రీహరి, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సేవలో తరిస్తా..

- కలిగిరి సొసైటీ బాధ్యతలు స్వీకరించిన కదిరి రంగారావు
- డైరెక్టర్లు సోము భాస్కర్ రెడ్డి, గన్నమనేని శ్రీనివాసులు



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలం రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, సబ్సిడీ రుణాలను సకాలంలో అందించేందుకు కృషిచేసి వారి సేవలో తరిస్తానని కలిగిరి సొసైటీ ఛైర్మన్ కదిరి రంగారావు పేర్కొన్నారు. సోమవారం కలిగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గా కదిరి రంగారావు, డైరెక్టర్లుగా, సోము భాస్కర్ రెడ్డి, గన్నమనేని శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరణ సందర్భంగా నియోజకవర్గంలోని కూటమి నేతలు ఛైర్మన్ కదిరి రంగారావు, డైరెక్టర్లు సోము భాస్కర్ రెడ్డి, గన్నమనేని శ్రీనివాసులను, శాలవాలు పూలమాలలతో, ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాపై నమ్మకంతో, ఈ గురుతర బాధ్యతను అప్పగించారని, ఈ పదవిని సేవకుడిగా భావించి ఆయన నమ్మకాన్ని, వమ్ము చేయక రైతులకు సేవ చేస్తూ తరిస్తానని తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు రుణాలను అందిస్తానన్నారు. నాకు సహకరించిన కూటమి నేతలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి, పార్టీ అధ్యక్షులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, చీమల తాతయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులి చర్ల వెంకటనారాయణ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు మేకపాటి మాల్యాద్రి నాయుడు, ఆంధ్రా పరంధామ రెడ్డి సీఈఓ మానస బిజెపి మండల కన్వీనర్ లు లెక్కల వెంగళరెడ్డి, ముండి హరి గోపాల్, దేగా మధు యాదవ్, మాలేపాటి మల్లికార్జున, ఆవుల రోశయ్య యాదవ్, ఇతర నాయకులు అభిమానులు తదితరులు ఉన్నారు.

## ధూప నైవేద్యాలకు పదివేలు ఆర్థికసాయం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం లక్కరాజు పల్లె గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నందు అర్చకులు పనిచేయుచున్న శ్రీ సిహెచ్‌ఎల్ రోహిత్ ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత కార్యవర్గ కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు కోరారు. ఈ సందర్భంగా ధూప దీప నైవేద్యాల కొరకు, అర్చకుల కుటుంబాల ఆర్థిక స్వలంబన కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దూప దీప నైవేద్యాల కొరకు ప్రతి నెల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, శంకర్ నగరం మాజీ సర్పంచ్ శాఖమూరి వెంకటేశ్వర్ల నాయుడు, లింగంగుంట ఉప సర్పంచ్ మెట్టుకూరు సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మెట్టుకూరు మనోజ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దీప నైవేద్యాల కొరకు ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ గురప్ప స్వామికిప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడుమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ అమ్మవారికి వరలక్ష్మి వ్రతము పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. జి.గురవారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి అమ్మవార్లకు ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు జరిపించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించి కాయ కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. కార్యక్రమాలను గురువారెడ్డి పర్యవేక్షించారు.

## మాజీ ఎంపీని కలిసిన సాగరం మండల కన్వీనర్



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డిని నెల్లూరులో సోమవారం అనంతసాగరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిజీ వేముల పిచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేకపాటి రాజమోహన్‌రెడ్డిని ఆయన ఘనంగా సన్మానించారు. మండలంలోని రాజకీయాల విషయాలపై మేకపాటి రాజమోహన్ రెడ్డితో చర్చించారు.

## నాకు ప్రోటో కాల్ పాటించడం లేదు

### రాపూరు కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయీద్



**రాపూరు, మేజర్‌న్యూస్ :** సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ దేను నిర్వహించారు. మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు అర్జీలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. రాపూరు మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గ్రీవెన్స్‌లో పాల్గొని పట్టణంలో కుక్కలు, పందులు కోతులు ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయని, పారిశుద్ధ్యం పనులు సక్రమంగా జరగటం లేదని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం తనకి ఆహ్వానం ఇవ్వడం లేదని రాపూర్ మండల అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీడీవో భవానికి అర్జీ రూపంలో ఇచ్చి త్వరగా పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల తహసిల్దార్ లక్ష్మీనరసింహం, సంబంధిత వివిధ శాఖల ప్రభుత్వాలు పాల్గొన్నారు.

# కావలిని జిల్లాగా ఏర్పాటు చేయడం చాలా అవసరం

- అన్ని విధాలుగా వనరులు కూడా ఉన్నాయి..
- కావలి జిల్లా సాధన సమితి సభ్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలిని జిల్లాగా చేయాలని సోమవారం కావలి జిల్లా సాధన సమితి సభ్యులు కావలి ఆర్డీఓ ఎస్.వంశీకృష్ణకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం సాధన సభ్యులు అయినా పులి చక్రపాణి, పులి రజిని, కరువాది భాస్కర్, ఆమంచి సుబ్బు, అక్కిలి గుంట రమేష్ తదితరులు మాట్లాడుతూ.. కావలి, కందుకూరు, ఉదయగిరి, కోవూరు, పాత అల్లూరు నియోజకవర్గం కావలి కేంద్రంగా జిల్లాని చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 24వ జిల్లాగా కావలిని చేయాలని ప్రజల ఆకాంక్ష అని వారు తెలిపారు. ఒక జిల్లా ఏర్పడడానికి కావలసిన అన్ని రకాల అనుకూలంతులు ఉన్నాయని పరిశీలించమని కోరుతున్నారు. రాష్ట్రంలోనే కావలి ప్రాంతానికి సుదీర్ఘమైన తీర ప్రాంతం అలాగే రామాయపట్నం పోర్టు, జువులదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి ఏర్పోర్ట్, జాతీయ రహదారి, రైల్వే మార్గం, వస్త్ర రంగంలో మినీ బొంబాయిగా పేరు ఉందని అలాగే కావలి నుండి కడప ముంబై జాతీయ రహదారి వంటి అనుకూలతలు ఇప్పటికే కావలి ప్రాంతానికి ఉన్నాయని ఎప్పటినుంచో విద్య హక్కుగా ఆక్వా రంగానికి మంచి ఆదరణ ఉంది గండిపాలెం- రాళ్లపాడు, సోమశిల కుడి, ఎడమ, తూర్పు, ఉత్తర కాలువలు కావలి వ్యవసాయ రంగాన్ని డేల్టగా మార్చుతున్నాయని, జిఎస్టి,సేల్ టాక్స్ వసూలకు పెన్న యువతల ఒక డివిజన్ గా ఉందని పరిపాలన పరంగా ఇప్పటికే కావలి-కందుకూర్లకు హెూదా కూడా ఉందని రెండు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. పెన్నాకు యువతల ఉన్న కావలి పెద్ద మున్సిపాలిటీగా అమరజీవి పొట్టి శ్రీరాములు స్మార్త కేంద్రం కావలి ప్రక్కనే జువ్వల దీన్లో ఉంది ఇవన్నీ కూడా కావలి జిల్లాగా ఏర్పడడానికి కావాల్సిన అనుకూలతలు సమకూరి ఉన్నాయి. పెన్నాకు దక్షిణంగా నెల్లూరుకు ఉత్తరంగా కావలి జిల్లా ఏర్పడితే గుంటూరు- విజయవాడ లాగా అభివృద్ధి చెందడానికి ఒక మంచి అవకాశం అని ఇప్పటికే పోర్టు ఆధారిత పరిశ్రమలు ఇండోసోల్, బీపిసి, వెల్‌కమ్ కంపెనీలు వచ్చేసాయని తెలిపారు. భవిష్యత్తులో రానున్న రోజుల్లో అనేక పరిశ్రమలు మెండుగా వచ్చేందుకు అవకాశం ఉన్నాయని యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి అభివృద్ధి కావడానికి మార్గం ఉందని ఎప్పటినుండో కావలి న్యాయవాదులు జిల్లా కోర్టు కోసం డిమాండ్ చేస్తున్నారని అంతేకాకుండా ఒంగోలుకు నెల్లూరుకు కావలి సమాన దూరం ఉండడం వల్ల భవిష్యత్తులో జంట నగరాలుగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని కావాలని జిల్లా చేస్తే మరో నాలుగు మున్సిపాలిటీ ఏర్పడడానికి అవకాశాలు ఉన్నాయని ఉదయగిరి ప్రాంతంలో విశాలమైన ప్రభుత్వ భూములు ఉన్నవి ఉదయగిరి కోటను పాలన కేంద్రంగా చేసుకొని శ్రీకృష్ణదేవరాయల చరిత్ర ఉందని మినీ తిరుమలగా పేరు ఉన్న కొండ బిట్రగుంట చొన్నవాడ వెంగమాంబ దేవాలయాలు ఉన్నాయని అంతేకాకుండా ఎంతోమంది ప్రముఖులు ఎంపీలు కావలి ప్రాంతం నుండి ఉన్నారు భారత రాష్ట్రపతిగా ఉన్న వెంకయ్య నాయుడు కూడా ఈ ప్రాంతానికి చెందిన వారే కనుక కావలి, కందుకూరు, ఉదయగిరి, కోవూరు, పాత అల్లూరు నియోజకవర్గం కావలి కేంద్రంగా జిల్లాలు చేయాలని వారు కోరారు. కావలి కేంద్రంగా జిల్లాను చేయడానికి కావలసిన అనుకూలతలు ఉన్నాయని జిల్లాగా ఏర్పడితే కావలి చుట్టుపక్కల కొన్ని వందల కిలోమీటర్ల వరకు అభివృద్ధి చెందుతుందని ఎక్కువ ప్రభుత్వ భూములు కూడా ఇదే ప్రాంతాలకు ఉన్నాయని, రాబోవు తరాలకు మంచి భవిష్యత్తు అందించడానికి కావలి జిల్లాగా ఏర్పడడం ఎంతైనా అవసరం ఉందని ప్రభుత్వం ఆలోచించి, ఈ న్యాయమైన ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు.

# అక్రమ అరెస్టులుపై సీపీఎం రాస్తారోకో




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజక వర్గం ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో పుష్కలంగా పంటలు పండే సారవంతమైన భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు బల వంతంగా రైతుల నుండి భూములు లాక్కొనడాన్ని నిరసిస్తూ ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో శాంతియుతంగా సభ పెట్టుకు నేందుకు సోమవారం చలో కరేడు కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది. దీంతో సోమవారం కరేడుకు చేరుకున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఇతర ప్రజాసంఘాల నాయ కులను బలవంతంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ సిపిఎం కార్యాలయం నుండి భారీ నిరసన ర్యాలీని మినీ బైపాస్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు చేపట్టారు. అనంతరం జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కరేడులో బలవంతంగా చేస్తున్న భూ సేకరణ తక్షణమే నిలుపుదల చేయాలని, అక్రమ అరెస్టులను ఖండించాలని, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగేశ్వరరావు, కాయంబు శ్రీనివాసులు మాట్లాడుతూ.. పుష్కలంగా సంవత్సరానికి మూడు పంటలు పండే సారవంతమైన భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కరేడులో బలవంతపు భూ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఇండోసోల్ అనే కంపెనీ సోలార్ ఎనర్జీని తయారు చేసే కంపెనీ అని దీనికి సారవంతమైన భూములు అవసరం లేదని అన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో బీడు భూములు ఏ పంటలు పండేందుకు అవకాశం లేని భూములు లక్షల ఎకరాలు ఉన్నప్పటికీ సారవంతమైన, రైతులు జీవనాధారంగా నమ్ముకున్న భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేయడం సరైన చర్య కాదని అన్నారు. వ్యవసాయ రంగంలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారని కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం రైతుల కడుపులు కొట్టడం సరైన చర్య కాదని అన్నారు. తక్షణమే కరేడు భూ సేకరణ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూములు లాక్కునే చర్యలను ఆపాలని,అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, షేక్ ఫయాజ్, షేక్ జాఫర్ శాఖా కార్యదర్శులు జి.మురళి, ఎస్.అంకయ్య పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో పెట్టిన కేసులలో.. నేడు కోర్టులకు తిరుగుతున్న బీజేపీ నేతలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రైతులకు మద్దతు ధర కల్పించాలని, రామతీర్థంలో శ్రీరాముని విగ్రహ ధ్వంసం.. లాంటి సంఘటనలపై నిరసన తెలిపిన వారందరిపై వైసీపీ సర్కార్ సూచనలతో కేసులు నమోదు చేశారు. కోర్టు విచారణకు హాజరయ్యేందుకు బీజేపీ సీనియర్ నాయకులు అందరూ న్యాయస్థానానికి తరలివచ్చారు. వాకాటి నారాయణరెడ్డి, సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పి.సురేందర్ రెడ్డి, ఆంజనేయరెడ్డి, కాకు విజయలక్ష్మి, మిడతల రమేష్. భరత్ కుమార్ యాదవ్, రాజేష్, ఫణి రాజు, అశోకు కరణం భాస్కర్ తదితరులు న్యాయస్థానానికి తరలివచ్చారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో పనులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నందు సోమవారం పారిశుధ్యం పనులు జరిగాయి. తెలుగు దేశం పార్టీ బీసీ నాయకులు రాగాల శివకృష్ణ, ఆలయాల చైర్మన్ మామి డాల శ్రీనివాసులు సంయుక్తంగా ఈ పనులను చేయించారు. ఆలయ ప్రాంగణంలో అర్చకుల నివాస గృహాలకు కేటాయించి ఉన్న స్థలంలో ఉన్నటువంటి చెత్తాచెదారం, బండ రాళ్లు లను జెసిబితో తొలగించి పరిశు భ్రం చేయించారు. స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ పనులు చేయించినామని ఇరువురు తెలియ జేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఆలయాల అభివృద్ధి ఎమ్మెల్యే సహకారంతో జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయ కుమారి చిత్రపటానికి నివాళులు : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 28వ డివిజన్, పోస్టల్ కాలనీ స్థానికులు, ఆనం కుటుంబ సన్నిహితులు మన్నే శ్రీనివాస్ రావు సతీమణి మన్నే ఆనంద విజయ కుమారి ఆదరణ కూటము కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విజయ కుమారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, 28వ డివిజన్ ఇన్‌చార్జ్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, 35వ డివిజన్ ఇన్‌చార్జ్ రంజిత్ కిరణ్, 28వ డివిజన్ నాయకులు కృష్ణ మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రవణయ్య, కృష్ణ ప్రసాద్, సురేష్ రెడ్డి, దస్తగిరి, రంగా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెండు దేవస్థానాలు అభివృద్ధికి ఐదు లక్షలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని మినగల్లు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధి కొరకు దేవాదాయ శాఖ సర్వ శ్రేయోనిధి పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారం తో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, మాజీ సర్పంచ్ శాఖమూరి వెంకటేశ్వర్ల నాయుడు, లింగంగుంట ఉప సర్పంచ్ మెట్టు కూరు సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మెట్టుకూరు మనోజ్ కుమార్ రెడ్డి, నెల్లూరు జిల్లా తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ రెండు దేవాలయాలు అభివృద్ధిలో వెనుక పడ్డాయని ఈ విషయాన్ని ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఆర్థిక సహాయం చేయించారని అన్నారు. ఈ రెండు దేవాలయాలకు ఆర్థిక సహాయం చేయించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు జిల్లా సహకార సంఘం సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డికి ధన్యవాదాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్రీహరి, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పథకాలతో సంతోషంగా ఉన్న ప్రజలు : తుమ్మల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమకార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలు అత్యంత సంతోషకరంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం సాధించడంతోపాటు పేదరిక నిర్మూలనకు పి4 పథకం అమలుచేస్తున్నారని, తద్వారా దాతలు స్వచ్ఛందంగా వచ్చి పేదకుటుంబాలను దత్తత తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. దాతలను మార్గదర్శకులుగా ఎంపికచేసి వారు దత్తత తీసుకునే కుటుంబాలను బంగారుకుటుంబాలుగా నామకరణం గావించి పేదరకినిర్మూలన లక్ష్యసాధనకు ప్రత్యేక దృష్టి సారించి కృషిచేస్తున్నారన్నారు. ఇటీవల మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్‌ప్రయాణ సౌకర్యం కూడా కల్పించారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమినేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్‌హిట్‌గా అమలుచేశారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులకు పెన్షన్ పెంచి ఇళ్ళవద్దనే అందించేలా అమలుచేస్తున్నారని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను అందించారని, మెగా డిఎస్‌సి అమలుచేశారని, చదువుకునే బిడ్డల తల్లులఖాతాల్లో తల్లికివందనం నగదు



జమచేశారని, రైతులకు అన్నదాతసుఖీభవ నిధులు విడుదలచేశారని, అన్నాక్యాంటిన్‌లు ప్రారంభించారని, తాజాగా మహిళలకు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించారని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాటలను నిలుపుకునే నైజం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదని, గత పాలకుల తప్పిదాలవలన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ఆపరిస్థితిని గాడిలోపెడుతూ అటు అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా మహిళలకు గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం, ఉచితబస్ ప్రయాణం కల్పించారని, వారంతా ఎంతో ఆనందంగా ఉన్నారని, అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, వారిలో సంతోషం వెల్లివిరుస్తుందని చంద్రారెడ్డి వివరించారు. రాష్ట్రానికి అధికంగా పరిశ్రమలు రప్పించి లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారన్నారు. అటు అభివృద్ధిపరంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, రోడ్లు తదితర అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన హామీలను అమలుచేస్తున్న ఘనత తమ కూటమిప్రభుత్వానిదేనని ఆయన వెల్లడించారు. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో గుర్తింపుకార్డులు చూపి మహిళలు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసే అవకాశం తమ ప్రభుత్వం కల్పించిదన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడేదని, సూపర్‌సిక్స్ పథకాలను సూపర్‌గా అమలుచేస్తుందని, ఈపథకాలతో అన్నివర్గాలకు కూడా ఆర్థికవెసులుబాటు లభిస్తుందని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాధిస్తున్నారని, ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు, పాఠశాల భవనాలకు, దేవాలయాల అభివృద్ధికి వందలాదికోట్ల రూపాయల నిధులు సాధించారని చంద్రారెడ్డి పేర్కొన్నారు.

# గవర్నర్ నుండి గౌరవం పొందిన డాక్టర్ పోకలకు అభినందనలపరంపర

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖపల్మనాలజిస్ట్, నెల్లూరు డెల్టా హాస్పిటల్ అధినేత, వివిద సామాజికసేవలందిస్తుండే డాక్టర్ పోకల రవి రాష్ట్ర గవర్నర్ వద్ద అరుదైన గుర్తింపు, గౌరవం పొందగా రెండు రోజులుగా వివిద ప్రజాసంఘాలనుండి ఘనసన్మానలు, అభినందనల పరంపర కొనసాగుతోంది. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు సతీసమేతంగా, రాష్ట్ర స్థాయి ముఖ్యులు, పోలీస్, సాదారణపరిపాలనా శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్రవ్యాప్తంగా వివిద సామాజిక సేవలందించిన ప్రముఖులను గవర్నర్ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా తేనీటివిందుకు ఆహ్వానించారు. నెల్లూరు జిల్లా నుండి ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ పోకల రవికి ఆహ్వానం అందింది. అత్యంత ముఖ్యులను గుర్తించి తేనీటి విందుకు ఆహ్వానించిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్‌నజీర్ కోవిడ్‌సమయంలో డాక్టర్ రవి అందించిన సేవలను గుర్తించి ఆహ్వానించిన విషయం, అరుదైన గుర్తింపు, ఆహ్వానం లభించిన డాక్టర్ రవి ఈ కార్యక్రమానికి హాజరై గవర్నర్‌తో కరచాలనం చేసి విందులో పాల్గొన్న విషయం విధితమే. ఆయనను ఏపికాట్వా, కాపుసంఘం, ఇతర వివిద సంఘాల నాయకులు శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా ఆత్మీయసన్మానాలు చేసి అభినందనలతో ముంచెత్తుతున్నారు. డాక్టర్ రవి సమాజంలో ఆరోగ్యపరంగా బాధపడేవారికి నాణ్యమైన వైద్యసేవలందిస్తూనే అనేకమంది పేదలకు వివిద రకాల సేవలందిస్తుంటారు. టెన్త్, ఇంటర్, ఇతర కోర్సులు చదివే విద్యార్థులకు నగదు పారితోషికాలు అందించి వారిని ప్రోత్సహిస్తూ తమవంతుగా ఆదుకుంటుంటారు. బలిజ సేవా ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులను కూడా ఆయన ఆదుకుంటుంటారు. వేసవిలో ప్రజోపయోగార్థం దాహార్తి తీర్చేందుకు చలివేంద్రలు



కూడా ఏర్పాటు చేస్తుంటారు. ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉచితంగా అందించాలన్న లక్ష్యంగా తరచూ ఉచితవైద్యశిబిరాలను కూడా నిర్వహిస్తుంటారు. ఆయన కోవిడ్ సమయంలో సాహసోపేతంగా కరోనా రోగులకు విశేష సేవలందించారు. ఈసేవలను గుర్తించిన గవర్నర్ స్వాత్యంత్ర్యదినోత్సవం సందర్భంగా తేనీటివిందుకు ఆహ్వానించడం తెల్సిందేకాగా ఈ గుర్తింపు, అరుదైన గౌరవానికి ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, కాట్వా నెల్లూరు జిల్లా నాయకులు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి తదితర నియోజకవర్గాల కాపుసంఘా, కాట్వా నాయకులు హర్షం వ్యక్తంచేస్తూ అభినందించారు. ఈస్ట్రన్‌చానల్ డిస్ట్రిబ్యూటరికమిటీ వైస్‌చైర్మెన్ జొన్నా శివకుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, నాయకులు, వివిద ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు.

# కరేడు భూపోరాటానికి వెళుతున్న సీపీఎం నేతల అరెస్ట్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా కరేడులో జరుగుతున్న భూపోరాట కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న ఆత్మకూరు సిపిఎం నాయకులను సోమవారం వలేటివారిపాళెం పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కరేడు ప్రాంతంలో గ్రామభూములను ఒక ప్రవేటు కంపెనీకి అప్పగించే విషయంలో కొద్దిరోజులుగా పోరాటం జరుగు తుంది. ఆ ఉద్యమంలో పాల్గొనేందుకు ఆత్మకూరు నుండి సిపిఎం నాయ కులు బయలుదేరగా పోలీసులు అరెస్ట్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, ఆత్మకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, రైతు సంఘ మండల ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, ఆవాజ్ కమిటీ ప్రతినిధి యస్థాని, గద్దర్‌బాబు, రమణయ్య, మస్తాన్, హాజరత్తయ్య తదిత రులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రజాభీష్టం మేరకు ఉద్యమంలో ఉన్న గ్రామస్థులకు మద్ధతుగా నిలిచేందుకు వెళుతున్న వారి ని అరెస్ట్ చేయడం, కేసులు నమోదు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## సీపీఎం నేతల అరెస్ట్‌కు నిరసనగా ప్రదర్శన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కరేడు భూపోరాటదారులకు మద్దతుగా వెళ్ళిన ఆత్మకూరు సిపిఎం నేతలను పోలీసులు అరెస్ట్‌చేయడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో సోమవారం సిపిఎం నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విధివిధానాలు సక్రమంగా లేవంటూ ప్రజాసమస్యల కోసం పోరాటాలు చేసే నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. అరెస్ట్‌చేయబడిన సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమాలను అణచివేసే విధానం సబబుగా లేదని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, సిఐటియు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హాజరత్తయ్య, సిపిఎం నాయకుడు నాగేంద్ర, ఆళ్ళ హాజరత్తయ్య,పలువురు సిపిఎం, సిఐటియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** తచెల్లని చెక్కు ఇచ్చాడని నమోదైన ప్రైవేట్ కేసులో నిందితుడు ప్రళయ కావేరి చిన్నాపై ఆరోపణలు సాక్షాదారాలతో రుజువైనందున ఏడాది జైలు శిక్ష విధిస్తూ నెల్లూరు 3 అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్ అబ్దుల్ రెహమాన్ సోమవారం తీర్పు చెప్పారు. చెక్కు పైకం కింద రూ.14.90లక్షల రూపాయలను నష్టపరిహారంగా ఫిర్యాదుకి చెల్లించాలని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. అలాగే నిందితుడు మరో పదివేల రూపాయలు ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని, లేనిపక్షంలో మరో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు దర్గా మిట్టకు చెందిన ఫిర్యాది టీవీ కె.నరసింహారావు నవాబ్ పేటకు చెందిన నిందితుడు ప్రళయ కావేరి చిన్నాకు రూ.7.50లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. అందుకు గాను నిందితుడు చిన్న ఫిర్యాది నరసింహారావుకు 2018 సంవత్సరంలో ప్రామిసరీ నోటు రాసిచ్చాడు. కాగా 2019 వ సంవత్సరంలో అప్పులోకి జమ కింద నిందితుడు చిన్న ఫిర్యాదికి ఏడు లక్షల 50 వేలకు ఒక బ్యాంకు చెక్కు ఇచ్చాడు. దానిని కలెక్షన్ కొరకు బ్యాంకులో వేయగా చెల్లలేదు. దీనిపై ఫిర్యాది నరసింహారావు నిందితుడు చిన్నపై కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశాడు. కేసు విచారణంతరం న్యాయమూర్తి పై తీర్పు చెప్పారు. ఫిర్యాదు తరపున సీనియర్ న్యాయవాది నావురు శ్రీధర్ వాదించారు.

## వైసీపీ నాయకులను పరామర్శించిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 20వ డివిజన్ కొండాయపాళెం నందు ఇటీవల పళ్ళు ఆపరేషన్ చేయించుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావుని పరామర్శించడం జరిగింది. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 28వ డివిజన్ పోస్టల్ కాలనీ నందు ఇటీవల చేయి ఆపరేషన్ చేయించుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 28వ డివిజన్ ఇంచార్జ్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, 35వ డివిజన్ ఇన్‌చార్జ్ రంజిత్ కిరణ్, 28వ డివిజన్ నాయకులు కృష్ణ మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రవణయ్య, కృష్ణ ప్రసాద్, సురేష్‌రెడ్డి, దస్తగిరి, రంగా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కాట్వానేత కుమారుడి వివాహం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏపికాట్వా(ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్‌అసోసియేషన్) నాయకుడు పాపిశెట్టి వెంకటేశ్వర్లు కుమారుడు వెంకటపవన్ వివాహవేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయగిరి నియోజకవర్గ కాట్వా నాయకుడు వెంకట పవన్‌కుమార్‌–వర్షిణిల వివాహం ఉదయగిరి మండలం గంగులవారిచెరువుపల్లిలో జరుగగా పలువురు జిల్లా వ్యాప్తంగా కాట్వా నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరై వధూవరులను ఆశీర్వదించి కానుకలను అందజేశారు. పురోహితుని వేదమంత్రాలమధ్య కోలాహలంగా ఈ వివాహ వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నాయకులు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. వరుడు తల్లిదండ్రులు పాపిశెట్టి వెంకటేశ్వర్లు–తిరుపతమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఏపికాట్వా జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకట రామ్మోహన్, ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షుడు శిగ కొండయ్య, ప్రధానకార్యదర్శి గాండ్ల బాలవెంగయ్య, నాయకులు ఎగిటేల లక్ష్మయ్య, మారుజోళ్ళ లక్ష్మయ్య, అప్పన వెంకటేశ్వర్లు, సీతారామపురం ఉపమండలాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, ఆత్మకూరు నియోజకవర్గ కాట్వా కోశాధికారి ఊచా చలపతి రావు, తంబా అంకయ్య, కావలి నాయకులు అనుమాలశెట్టి రమణయ్య, పేరిశెట్టి మాధవరావు, మహిళా నాయకులు పాపిశెట్టి మణి, పి.మౌనిక,



పి.రమాదేవి, వింజమూరు పిఏసిఎస్ సియివో పసుపులేటి వెంకటేశ్వర్లు, జిల్లా ఏపియుడబ్ల్యుజె ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, ఆత్మకూరు అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి రాధ, గంగులవారిచెరువుపల్లి మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు పాపిశెట్టి సుబ్బరాయుడు, వెన్నవాడ సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ, జగన్నాథం ప్రసాద్, పాపిశెట్టి కుటుంబ బంధుమిత్రులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, వివిధ మండలాల కాపు నాయకులు, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ముందస్తు ఆరెస్టులు దారుణం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఇండోసోల్ కంపెనీకి భూములు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా, రైతు కూలీ సంఘాలు పిలుపునిచ్చిన చలో కరేడు కార్యక్రమాన్ని అణిచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం దారుణమని ఏపీ రైతుసంఘం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కరేడులో మూడు కార్లు పంటలు పండే 8వేల ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమకు కేటాయించడంపై స్థానికులు, రైతులు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదన్నారు. రెండున్నర మాసాలుగా కరేడు గ్రామస్తులు ఆందోళనలు చేస్తున్నా పాలకులు, అధికారులు పట్టిం చుకోకపోవడం, ప్రభుత్వం దిగిరాకపోవడంతో ప్రజా, రైతుకూలీ సంఘాలతో కలిసి చలో కరేడు కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. అయితే దానిని భగ్నం చేసేందుకు పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటన్నారు. ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయాలని చూడడం అవివేకమన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన ప్రజాసంఘాల, సీపీఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని, ఇండోసోల్ కంపెనీకి భూ కేటాయింపులు రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు మస్తాన్‌రెడ్డి, కేశవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంట రైల్వే గేట్ మరమత్తుల నిమిత్తం మూసివేత

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట రైల్వే స్టేషన్ మధ్య ఉన్న కిమీ 207/22–24 వద్ద లెవల్ క్రాసింగ్ గేట్ నం.144 మరమ్మత్తుల నిమిత్తం మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులుఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ పనులు 19–08–2025 నుండి 24–08–2025 వరకు జరగనున్నట్లు తెలిపారు. అందువల్ల ఆ లెవల్ క్రాసింగ్ గేట్ 6 రోజులపాటు రహదారి ట్రాఫిక్ కోసం మూసివేయబడుతుందని తెలియజేశారు. ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలుగా కుమ్మరి వీధి, శ్రీ వెంకటేశ్వర పాలెం గేటు మీదగా వాహనాల రాకపోకలు సాగించవచ్చని సూచించారు. చిన్న వాహనాలు (ఎల్‌ఎంవి) ఎల్‌సి 143 (కేఎం 207/4–6) ద్వారా ఏఎక్స్‌ఆర్ బిట్రగుంట మధ్య వెళ్ళవచ్చు. పెద్ద వాహనాలు లెవెల్ క్రాసింగ్ గేట్ 146 (కేఎం 212/2–43) ద్వారా బిట్రగుంట – శ్రీ వెంకటేశ్వర పాలెం మీదుగా మధ్య వెళ్ళవచ్చునని తెలిపారు.

## రేపు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులతో నియోజకవర్గ ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ అధికారి మురళి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తాసిల్దార్ ఎల్ రామ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఏఈఆర్‌వోలు, ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## ˘ దాడి ఘటనపై కేసు నమోదు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జీ.చెరువుపల్లి–కొత్తపల్లి మార్గమధ్యంలో సీతారామపురం గ్రామానికి చెందిన పసుపులేటి శ్రీనివాసులు అనే వ్యక్తిపై దాడి చేసిన ఘనటకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి సోమవారం తెలిపారు. వివరాల మేరకు.. శ్రీనివాసులు తన ఆటోలో సీతారామపురం గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి హైరర్స్ సామాగ్రిని తీసుకొస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల మార్గమధ్యంలో వంశీ, సురేంద్ర, సాయి ఆటోను నిలిపి అతనితో వివాదానికి దిగారు. అటుగా వచ్చిన నాగసుబ్బారెడ్డితో కలిసి ఎక్స్కవేటర్తో ఆటోను. అందులో ఉన్న జనరేటర్ను ధ్వంసం చేశారు. ఈ మేరకు బాధితుడు శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారితోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆత్మకూరులో అమోఘంగా కంచి సామాజిక సేవలు

- 3లక్షల మందికి అన్నప్రసాదవితరణం
- సేవే సంతృప్తి అంటున్న నిత్యాన్నదాత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో పారిశ్రామికవేత్త, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి అందిస్తున్న విశేష,అనూహ్య సామాజికసేవలపరంపర నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ప్రజావసరాలు తెలుసుకోవడంలో మేటిగా, ప్రజలకు సేవలందించడంలో ఘనాపాటిగా, నిత్యాన్నదాతగా, సామాజికసేవా మూర్తిగా పేరుగాంచిన పరమేశ్వరరెడ్డి పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోట్లాదిరూపాయల స్వంత నిధులతో నిర్వహిస్తుండగా తమ సేవలను అందరూ అందుకోవడం అత్యంత సంతోషకరంగా ఉందని, తామందిస్తున్న సేవలు సంతృప్తినిస్తున్నాయని, తానందించే సేవలకు స్వచ్ఛందంగా సంపూర్ణసహకారమందిస్తున్నవారి సేవలు అమోఘమని, వారికి సర్వదా కృతజ్ఞుడనని పరమేశ్వరరెడ్డి చెబుతున్నారు. 2023 మార్చిలో ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారితోపాటు వచ్చే సహాయకులు , ఇన్‌పేషెంట్లవద్ద ఉండే సహాయకులు మధ్యాహ్నం భోజనానికి ఇబ్బందిపడుతున్న పరిస్థితిని పరమేశ్వరరెడ్డి గమనించారు. ఆత్మకూరు పట్టణానికి 2కిలోమీటర్లదూరంలో హాస్పిటల్ ఉండడం, అక్కడ రోగులు వైద్యపరిక్షలు నిర్వహించాక నడిఝామున పట్టణంలోకి వెళ్ళి భోజనం తెచ్చుకుంటూ ఇబ్బందిపడుతున్నారని భావించిన కంచి తమ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని భావించారు. వెంటనే 2023మార్చిలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించి తన జీవితాంతంమేకాకుండా తదనంతరం కూడా అన్నదానం కొనసాగించేలా నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అందరికి హెూటల్స్‌కన్నా నాణ్యంగా ఉండేలా అన్నిరకాల వంటకాలతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకుగాను 65లక్షల రూపాయల వ్యయంతో హాస్పిటల్ ప్రాంగణంలో అధునాతన భవనాన్ని నిర్మించారు. రోజుకు 650నుండి750మంది అక్కడ భోజనం చేస్తూ అత్యంత రుచికరంగా



అన్నిరకాల పధార్ధాలతో భోజనం సమకూరుస్తున్నారని అందరూ పేర్కొంటున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తెలుగుభారతి సేఉవాసమితి ప్రతినిధులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల వారు స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు.కంచి పరమేశ్వరరెడ్డి ప్రారంభించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా 2023మార్చిలో 1120మంది, ఏప్రెల్‌లో 13341మంది, మేలో 14923మంది, జూన్‌లో 14250మంది, జూలైలో 14167మంది, ఆగస్టులో 14919మంది, సెప్టెంబర్‌లో 14717మంది, అక్టోబర్‌లో 16492మంది, నవంబరులో 17877మంది, డిసెంబర్‌లో 16380మంది భోజనాలు చేశారు.మొత్తం 1,38,186మందికాగా 2024 జనవరిలో 15363మంది, ఫిబ్రవరిలో 16198మంది, మార్చిలో 15531మంది, ఏప్రెల్‌లో 16780మంది, మేలో 16544మంది, జూన్‌లో 16745మంది, జూలైలో 21995మంది, ఆగస్టులో 2302మంది, సెప్టెంబర్‌లో 18156మంది కలిపి 1,57,614మంది భోజనాలు చేయగా ఇప్పటివరకు మొత్తం 3లక్షలక్షలమందికి పైగా భోజనాలు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంను నిత్యాన్నదాకార్యక్రమంగా సాగిస్తున్న కంచిపరమేశ్వరరెడ్డి ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబాలకు 10వేల రూపాయలవంతున ఆర్థికసాయమందిస్తున్నారు. దాంతోపాటు ఒక శవయాత్రారథాన్ని, ఐదు శవశీతలపేటికలను సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండులో, నెల్లూరుపాళెం కూడలివద్ద జనాలు త్రాగునీటికి



ఇబ్బందిపడుతుండగా తాగునీటికేంద్రాలను ఏర్పాటు చేయగా రోజుకు నాలుగైదువేలమంది మంచినీరు తాగుతున్నారు. పాఠశాలల్లో టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 20వేలు,15వేలు,10వేలు వంతున పారితోషికాలు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. ఇంతటి బృహత్తర సామాజికసేవ లందిస్తున్న నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ తాను చేపట్టిన నిత్యాన్నదాన కార్యక్రమం, ఇతర సామాజికసేవాకార్యక్రమాలతో అందరూ సంతృప్తిపడుతుండగా తన మనసు ఉప్పొంగిపోతుందన్నారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తూ తమ సేవలను విజయవంతం చేస్తున్నందుకు తనకు ఆనందంగా ఉందంటున్నారు. అందరి సంపూర్ణసహకారంతోనే తాను ఇంతటి బృహత్తర సేవలందించగలుగు తున్నానని, వారందరికీ శతకోటి ధన్యవాదాలన్నారు. అందరి ప్రోత్సాహం తనకు బలాన్నిస్తుందన్నారు. ఈసేవా యజ్ఞం ఒక నదిలాంటిదని, నిరం తరం ప్రవహిస్తూనే ఉండాలని, ఇంకా ఎందరికో తన సాయమందాలని, వారి జీవితాల్లో ఆనందజ్యోతి వెలిగించాలని, అందరి సహాయసహకారాలు ఎల్లవేళలా తమ సేవలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మనందరం కలిసి ఈ సమాజాన్ని మరింతమెరుగ్గా మార్చగలమన్న ప్రగాఢ విశాస్వం తనకు ఉందని, భగవంతుడిచ్చిన కృపతో తాను అందిస్తున్న సామాజిక సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తానని, తాను సంతృప్తిచెందుతానని కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

# విద్యార్థి సంఘాల గొంతు నొక్కే జీఓను ఉపసంహరించుకోవాలి

## వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆశ్రిత్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థి సంఘాల గొంతు నొక్కే జీవోను ఉపసంహరించుకోవాలని నెల్లూ రు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఆశ్రిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వీఆర్సీ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి సంఘాలకు వ్యతిరేకంగా జారీ చేసిన జీవోను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాలను స్కూల్స్, జూనియర్ కాలేజీలు లోనికి ప్రవేశిచడం నిషేధం అని ఒక అరాచకపు జీఓ తీసుకొనిరావడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం కొన్ని బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ముకాయటానికి, విద్యార్థుల పట్ల వారి తల్లితండ్రుల పట్ల వీరు చేస్తున్న దౌర్జన్యాలు విద్యార్థిసంఘాలు ప్రశ్నిస్తున్నాయని ముఖ్య ఉద్దేశంతోనే జీవోను తీసుకుని వచ్చారని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు కేవలం స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్ళులో ఉన్న నిర్వహణ లోపాలు కావొచ్చు, విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యలు గురించి కావొచ్చు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తారు కానీ ఈరోజు వీరి లోపాలు బయటికి రాకూడదు అనే నెపంతో ప్రశ్నించే గొంతు సంఘాలను లోపలకు రానివ్వకుండా నిషేధించడం దారుణం అన్నారు. ఇది కేవలం ఒక బడా కార్పొరేట్ సంస్థ అయినటువంటి నారాయణ షాడో సీఎం, విద్యాశాఖ మంత్రి అయినటువంటి లోకేష్ అండదండలతో ఈ జీఓను తీసుకురావటం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొని వచ్చి నాడు-నేడు, ఇంగ్లీష్ విద్య, సీబీఎస్ఈ సిలబస్, బైజూస్ కంటెంట్, టోఫెల్ శిక్షణ ఇలా ఎన్నో చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి అన్నీ సవ్యంగా నిర్వహిస్తున్నప్పుడు భయం ఎందుకని విద్యార్థి సంఘాలను లోనికి రానివ్వకుండా నిషేధించడం ఎందుకని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం ఈ అరాచక జీఓను వెనక్కి తీసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ఇతర విద్యార్థి సంఘాల మద్దతు కుడగట్టుకొని మరిన్ని తీవ్ర నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ రాచాల సతీష్ బాబు, సిటీ అధ్యక్షుడు తౌఫిక్, రూరల్ అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, సర్వేపల్లి అధ్యక్షుడు హేమంత్, కావాలి అధ్యక్షుడు శ్యామ్, సూళ్లూరుపేట అధ్యక్షుడు తేజ ఇతర నాయకులు పాల్గొన్నారు.


సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


# 2025-28 నూతన మద్యం బార్ల పాలసీ

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉప కమిషనర్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో 2025-28కు సంబంధించి మద్యం బార్ల పాలసీ విధివిధానాలను ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉప కమిషనర్ ఎం.శంకరయ్య మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 50 బార్లు లైసెన్సులు కేటాయించినట్లు, 10 శాతం అదనంగా అంటే 5 గీత కులాల వారికి రిజర్వుడ్ బార్స్ మొత్తం 55 మద్యం బార్లును నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37, కావలి మున్సిపాలిటీ పరిధిలో 7, కందుకూరి మున్సిపాలిటీ 3, ఆత్మకూరు మున్సిపాలిటీ 1, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ 1, కాగా గీత కులాల వారికి రిజర్వ్ చేయబడిన నెల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 2, (గౌడ) కావలి మున్సిపాలిటీ 1, (గమల్ల) కందుకూరు మున్సిపాలిటీ 1, (గౌడ) అల్లూరు నగర పంచాయతీ 1 (గౌడ) కులాల వారికి జిల్లాలో లైసెన్సులు ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ యొక్క ఓపెన్ క్యాటగిరీల బార్ల టెండర్ల విధానం పూర్తిగా గతంలో కంటే భిన్నంగా లాటరీ విధానాన్ని అనుసరిస్తున్నట్లు కనీసం ఒక్కొక్క బారుకి కనీసం నాలుగు దరఖాస్తులు ఉంటేనే లాటరీ తీయబడుతుందని ఆయన వివరించారు. అదేవిధంగా దరఖాస్తులు ఎవరైనా చూసుకోవచ్చు అని, అవి మూడు విధాలుగా ఆన్లైన్, ఆఫ్లైన్ మరియు హైబ్రిడ్ చేసుకోవచ్చు అని, దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారుడు ఐదు లక్షలు, 10000 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని ఇవి తిరిగి చెల్లింపబడిని రుసుమని, గతంలో 2022-25 పాలసీలో అప్లికేషన్ ఫీజ్ 5లక్షలు, 7.5 లక్షలు, 10 లక్షలుగా (జనాభా పరిమాణాన్ని బట్టి) ఉండేవని ఉదాహరణకు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు వంటి మున్సిపల్ కార్పొరేషన్‌లో పది లక్షలు వసూలు చేశారన్నారు. దరఖాస్తుదారులు 18-08-2025 నుండి 26-08-2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం పూర్తయిన తర్వాత దరఖాస్తుదారుడు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఎంట్రీ పాస్‌లను డౌన్లోడ్ చేసుకుని లాటరీ జరుపబడ్డ ప్రదేశానికి అనుమతిస్తారని, 28న లాటరీ పద్ధతి ద్వారా జిల్లా కలెక్టర్ వారి సమక్షంలో లాటరీ తీయబడుతుందని ఆయన వివరించారు. గీత కులాల రిజర్వేషన్ కేటగిరి వారు 20-08-2025 నుండి 29-08-2025 వరకు దరఖాస్తు చూసుకోవచ్చు అని, 30-08-2025 తేదీన లాటరీ పద్ధతిలో జిల్లా కలెక్టర్ సమక్షంలో తీయబడతాయని, అదేవిధంగా జనాభా ప్రాతిపదినా 50వేల లోపు జనాభా పరిధిలో 35 లక్షలు గా, 50 వేల నుండి 5 లక్షలు జనాభా పరిధిలో 55 లక్షలుగా, ఐదు లక్షల పైన జనాభా పరిధిలో 75 లక్షలుగా ఈ లైసెన్స్ ఫీజులు ప్రతి సంవత్సరం 10 శాతం పెంచే విధంగా లైసెన్స్ ఫీజులు తీసుకువచ్చారు. ఇవి పాత రిటైర్ లైసెన్స్ ఫీజులతో పోలిస్తే దాదాపు 30 శాతం నుంచి 47శాతం వరకు తక్కువ అని గతంలో వేలం పాట విధానంలో లైసెన్స్ ఫీజులు అధికంగా పెరిగి అనేక జిల్లాల్లో బార్లకు అధిక ఆర్థిక భారం అయిందని, ఉదాహరణకు వైఎస్ఆర్ జిల్లా రూ.1.89 కోట్లు, తిరుపతి రూ.1.64 కోట్లు, ప్రకాశం రూ.1.52 కోట్లుగా ఉండేవని డిసి వివరించారు. అంతేకాకుండా ఇప్పటి కొత్త పాలసీలో బార్లకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పనిచేయడానికి అనుమతి ఉందని గతంలో కంటే మూడు గంటలు ఎక్కువ సమయం ఇచ్చారని దీనివలన బార్లు లావుదాయకత పెరుగుతుందని, వినియోగదారులకు సౌకర్యం కలుగుతుందని మొత్తం మీద కొత్త బార్ పాలసీ పారదర్శకత, ఆర్థిక స్థిరత్వం, సమానత్వం, సామాజిక న్యాయం కలిగిన విధంగా రూపొందించబడిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.శ్రీనివాసులు నాయుడు, జిల్లా ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత షేక్ నవాజ్‌కు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జాతీయ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయగిరి నందు మెసెంజర్‌గా పనిచేయుచున్న షేక్ నవాజ్‌కు జిల్లా ఉత్తమ మెసెంజర్ అవార్డు పొందిన సందర్భంగాసోమవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఉదయగిరి నందు సీతారాంపురం మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయగిరి మండల రెవెన్యూ అధికారి ఎల్ రామ్మోహన్, మండల అభివృద్ధి అధికారి అప్పాజీ, సీతారాంపురం మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి మండల విద్యాశాఖ అధికారులు అయిన తోట శ్రీనివాసులు, టి.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయ సిబ్బంది అయిన సిఆర్ఎంటిలు, ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు షేక్ నవాజ్‌ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండలాధికారులు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే మెసెంజర్‌గా పనిచేస్తూ జిల్లా అవార్డు పొందడం అతని క్రమశిక్షణకు, హార్డ్ వర్క్‌కు గుర్తింపుగా వచ్చిన అవార్డు అని మండల అధికారులు, సిబ్బంది కొనియాడారు.

# పీజీఆర్ఎస్‌కు నాలుగ అర్జీలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌కు నాలుగ అర్జీలు వచ్చినట్లు తహసిల్దార్ జయవర్ధన్ తెలిపారు. ఈ నాలుగు అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు పాఠశాలలను తనిఖీ : ఎంఈఓ 2

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంగంపల్లి, ఇనగలూరు గ్రామాలలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సోమవారం ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. వెంగంపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

